శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## పోలీస్ భారీ బందోబస్తు మధ్య వైభవంగా కళుగోళ శాంభవి గ్రామోత్సవం



**కావలి, జనవరి 16 ప్రభాతవార్త** కావలి గ్రామదేవత శ్రీ కళుగోళ శాంభవి అమ్మవారి గ్రామోత్సవం భారీ పోలీస్ బందోబస్తు మధ్య కనుల విందుగా, ఘనంగా జరిగింది. ఆదివారం రాత్రి కళుగోళ శాంభవి ఆలయం నుంచి అమ్మవారి గ్రామోత్సవం ప్రారంభమైంది. పట్టణంలోని పలు వీధుల మీదుగా సోమవారం సాయంత్రం అమ్మవారి ఉత్సవం ఆలయానికి చేరింది. కావలి పట్టణ విష్ణాలయం వీధి, శివాలయం వీధులలో రాత్రి పోలీసులు భారీగా మోహరించి ఆ సెంటర్స్‌లో ఎటువంటి ఉద్రిక్తతలు, వివాదాలు తలెత్తకుండా చర్యలు చేపట్టారు. ఈ సెంటర్స్‌లో కులాల ఆచారాలను రెచ్చగొట్టనీయకుండా పోలీసులు బందోబస్తు చర్యలు చేపట్టారు. భారీ గజ మాలల అలంకారాలతో కళుగోళ శాంభవి మాత గ్రామోత్సవాన్ని భక్తులు దర్శించుకున్నారు. హారతులు ఇచ్చారు. ప్రతి వీధిలో కళుగోళ శాంభవి గ్రామోత్సవాన్ని పురస్కరించుకొని ప్రజలు రోడ్లపై ముగ్గులు వేసి హారతులు ఇచ్చి దర్శించుకున్నారు. కావలి డిఎస్పీ వెంకట రమణ ఆధ్వర్యంలో సిఐలు, ఎస్ఐలు, కానిస్టేబుళ్ల బందోబస్తు నిర్వహించారు.

## వైభవంగా శ్రీకలువాయమ్మ గ్రామోత్సవం



**కలువాయి జనవరి 16 ప్రభాతవార్త** కలువాయి గ్రామ శక్తి స్వరూపిణి శ్రీకలువాయమ్మ అమ్మవారి గ్రామోత్సవం ఆది వారం వైభవంగా నిర్వహించారు. మకరసంక్రాంతి పర్వది నాన్ని పురస్కరించుకొని ప్రతి ఏడాదిలాగానే గ్రామోత్సవం నిర్వహిస్తున్నట్లు దేవస్థాన కమీటి తెలిపింది. అమ్మవారి ఉ త్సవ రథరంపై కలువాయమ్మ అమ్మవారితోపాటు తన సో దరి శ్రీమాతమ్మ అమ్మవారు సోదరుడు పోతులురాజు ఉ త్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించారు. ఆనవాయితీ గా నిర్వహించే గ్రామ పురవీదులలో గ్రామోత్సవాన్ని అంగ రంగా వైభవంగా నిర్వహించారు. భక్తులు ఏడాదికి ఒకసారి నిర్వహించే ఈకార్యక్రమానికి అమ్మవారిని దర్శించుకునేం దుకు ఇంటి ముంగళ్ల ముందు సాంప్రదాయ బద్ధంగా కార్యక్రమాలు నిర్వహించి అమ్మవారికి పూజలు నిర్వహిం చడం ఆనవాయితీ ఆలయం నుండి గ్రామంలోకి బయలుదేరు సమయంలో గ్రామంలోని మహిళలు లలితా పారాయణం సభ్యులు అమ్మవారికి జ్యోతి హారతులతో గ్రామంలోకి ఆహ్వానించారు. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. కలువాయి జడ్‌పిటిసి బులగాకుల అనీల్‌కు మార్‌రెడ్డితోపాటు గ్రామస్తులు పాల్గొని అమ్మవారికి పూజలు నిర్వహించారు.

## శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి సేవలో నుడా చైర్మన్ ముక్కాల ద్వారకనాద్ దంపతులు



**బుచ్చి జనవరి 16 ప్రభాతవార్త** పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి, కామాక్షితాయిని నుడా చైర్మన్ ముక్కాల ద్వారకనాద్ ఆయన సతీమణి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారి గోత్రనామాలతో అర్చకులు పూజలు నిర్వహించారు. వారికి ప్రసాదాలు అందజేశారు. ఆలయ చైర్మన్ పుట్టా లక్ష్మీ సుబ్రమణ్యంనాయుడు, కార్యనిర్వహణాధికారి డబ్బుగుంట వెంకటేశ్వర్లు, వారిని శేషవస్త్రములతో సత్కరించి తీర్ధ ప్రసాదాలు అందజేశారు.

## కోడి పందెం రాయుళ్ల అరెస్ట్



**ఉదయగిరి జనవరి 16 ప్రభాతవార్త** ఉదయగిరి మండలం జి చెర్లోపల్లి అటవీ ప్రాంతంలో నిర్వహిస్తున్న కోడిపందాల స్థావరాలపై ఎస్ఐ. అంకమ్మ తన సిబ్బందితో కలిసి దాడులు చేశారు. ఇందులో ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి వారి నుండి ఒక కోడి, 1350 రూపాయాలు నగదు స్వాధీనం చేసుకున్నారు. వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## కామాక్షితాయి సన్నిధిలో గోపూజ



**బుచ్చి జనవరి 16 ప్రభాతవార్త** కనుమ పండుగ పురస్కరించుకొని జొన్నవాడ శ్రీమల్లికార్జున స్వామి, కామాక్షితాయి దేవస్థానం గోశాలలో అత్యంత భక్తి శ్రద్దల నడుమ గోపూజా కార్యక్రమాన్ని నిర్వహిం చారు. గోమాతకు విశేష పూజలు నిర్వహించి పండ్లు ప్రసాదాలు పంపిణి అందజేశారు. ఈకార్యక్రమంలో ఆల య చైర్మన్ పుట్టా లక్ష్మీ సుబ్రమణ్యంనాయుడు, కార్యనిర్వహణాధికారి డబ్బుగుంట వెంకటేశ్వర్లు, తిరు వాయిపాటి నందకుమార్, ఎక్స్ అఫిషియా సభ్యులు శశిశేఖర్‌శర్మ, అర్చకులు, వేదపండి తులు, సిబ్బంది , భక్తులు, పాల్గోన్నారు.

## కారు బైకుడి వ్యక్తి మృతి



**వరికుంటపాడు, జనవరి16, ప్రభాతవార్తః** మండలంలోని విరువూరు గ్రామ శివారులో ఎదురెదురుగా వస్తున్న బైక్ కారు డీకొనడంతో వ్యక్తి మృతిచెందిన సంఘటనసోమవారం చోటుచేసుకుంది. వివరాలమేరకు పెద్దిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన ఆర్ల ఏసేబు(55) ఆదే గ్రామానికి చెందిన మరియదాసుతో కలసి ప్రకాశం జిల్లా పామూరునుంచి మోటారు బైక్‌పై పెద్దిరెడ్డిపల్లెకు వస్తుండగా ఆదేసమయంలో ఉదయగిరి మండలం గండి పాలెం గ్రామంనుంచి జడా దీపక్ అనేవ్యక్తి కారులో వస్తూ బైక్‌ను డీకొనడంతో ప్రమాదం జరిగింది బైక్‌పై ప్రయాణిస్తున్న వారికి గాయాలు కావడంతో పామూరు వైద్యశాలకు తరలించగ అప్పటికే ఏసేబు మృతిచెంది నట్లు వైద్యులు నిర్ధారించారు. మృతదేహాన్ని పోస్టుమార్టమ్ నిమిత్తం ఉదయగిరి ప్రభుత్వ ఆసుపత్రికి తర లించారు. సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన సంఘటనా స్తలానికి వెళ్లి కారులో ప్రయా ణిస్తున్న దీపక్‌ను ఆదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదుచేసి దర్యాప్తుచేస్తున్నట్లు ఎస్.ఐ బాల మహేంద్రనాయక్ తెలిపారు

## కన్నుల పండుగగా తెప్పోత్సవం



**ఉలవపాడు, జనవరి16, ప్రభాతవార్త** ఉలవపాడు గ్రా మంలో వేచేసియున్న శ్రీ వేణుగోపాలస్వామి తెప్పోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం కనుమ పండుగ నాడు నిర్వహించే ఈ కార్యక్ర మాన్ని ఈ సంవత్సరం దేవాలయ వ్యవస్థాపక ధర ్మకర్త సుదీష్‌చంద్రరెడ్డి, కార్యనిర్వహణాధికారి జానకమ్మ ఆధ్వర్యంలో శ్రీ రుక్మిణీ సత్యభామా సమేత శ్రీ వేణుగోపాలస్వామివారి తెప్పోత్సవాన్ని సోమవారం ఆలయం ఎదరుగా ఉన్న కోనేరులో వేదపండితుల మంత్రోచ్చారణలో కన్నుల పండుగగా నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామాల నుండి భక్తులు విరివిగా పాల్గొని స్వామివారి తెప్పోత్స వాన్ని తిలకించారు. ఈ సందర్భంగా ఎటువంటి అంవాఛనీయ సంఘటనలు జరుగకుండా కందుకూరు డిఎస్పీ కండే శ్రీనివాసరావు, సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటరావు, ఉలవపాడు ఎస్ఐ త్యాగరాజు ఆధ్వర్యంలో పటిష్ట పోలీసుబందోబస్తు ఏర్పాటు చేశారు.

## జిల్లా కబడ్డీ జట్ల ఎంపిక ఈ నెల 18న

**కోవూరు, జనవరి 16 ప్రభాతవార్త :** రాష్ట్రస్థాయిలో కబడ్డీ పోటీల్లో పాల్గొనే నెల్లూరు జిల్లా సీనియర్ స్త్రీ , పురుషుల జట్ల ఎంపికలు ఈ నెల 18వ తేది సాయంత్రం 3 గంటలకు కోవూరులోని జిల్లా పరిషత్ బాలి కోన్నత పాఠశాల క్రీడా మైదానంలో నిర్వహిస్తున్నట్లు జిల్లా కబడ్డీ అసోసియేషన్ కార్యదరి టి. లవకుమార్ తెలిపారు. సోమవారం కోవూరులో ఆయన మాట్లాడుతూ ఇక్కడ ఎంపికైన జట్లు ఈ నెల 25, 26,27 తేదీల్లో విశాఖపట్నం జిల్లా అంకాపల్లిలోని అంకులపాలెంలో జరిగే 70వ సీనియర్ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొంటారన్నారు. ఈకబడ్డీ పోటీ ఎంపికకు వచ్చే స్త్రీలు బరువు 75 కేజీల లోపు, పురుషులు 85 కేజీల లోపు ఉండాలన్నారు. ఎంపికకు వచ్చే క్రీడాకారులు తప్పనిసరిగా ఆధార్ కార్డుతో రావాలన్నారు. మిగతా వివరాలకు 9866326830 నెంబర్‌కు సంప్రదించాలన్నారు.

## ఆహ్లాదకరంగా బండ లాగుడు పోటీలు



**జలదంకి, జనవరి16, ప్రభాతవార్తః** సంక్రాంతి సంబరాలలో భాగంగా జలదంకి మండలం బ్రాహ్మణక్రాక ఆదివారం నిర్వహించిన రాష్ట్రస్తాయి ఎండ్ల పందాలు ఎంతో ఆహ్లాదకరంగా సాగాయి. ప్రతి ఏడాది గ్రామ యువత ఈపోటీలను ఏర్పాటుచేసి మండలంలో ప్రత్యేకతను చాటుకుంటుండడం ఆనవాయితి. ఆక్రమంలో పోటీలలో పాల్గొనేందుకు పలు జిల్లాల నుంచి పేరెన్నికకన్న ఎడ్లు తరలివచ్చి తమ ప్రతిభతో ఆహుతులను ఆకట్టుకున్నాయి. ఈపందాలను తిలకించేందుకు మండలపరిధిలోనిగ్రామాలనుంచి ఉత్సాహవంతులు తరలివచ్చి కేరింతలు కొట్టారు. మొదటి బహుమతి వై.ఎస్.ఆర్ జిల్లా ప్రొద్దుటూరు మండలం సిద్దారెడ్డిగారి నాగసుబ్బారెడ్డి ఎడ్లు దక్కించుకున్నాయి. ద్వితీయ, తృతీయ స్తానాలలో ఆదే జిల్లాకు చెందిన శివకృష్ణయాదవ్, సంగటి సొంటిప్రియ ఎడ్లు నిలిచాయి. అదేవిధంగా కన్సులేషన్ బహుమతులు కూడా అందజేశారు. విజేతలకు బహుమతులు ప్రకటించినవారే అందజేయడం ప్రత్యేకతను చాటుకుంది. ఈపోటీల సందర్భంగా నిర్వాహకులు పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. ఎక్కడా ఎలాంటి అవకతవకలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నారు. ఎ.ఎస్.ఐ హరిబాబు ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు ఏర్పా టు చేశారు.

## కులమతాలకు అతీతంగా పండుగల్లో భాగస్వాములు కావాలి



**నెల్లూరు జనవరి 16, ప్రభాతవార్త-వైద్యం** ముస్లిం, క్రిస్టియన్, హిందువుల పండుగ అనే భేదభావం లేకుండా కులమతాలకతీతంగా ఇది వారి పండుగ ఇది మా పండుగ అనే భేదబావం చూపకుండా ఒకరి పండుగలో ఒకరు పాలుపంచుకుంటూ అందరూ సోదరభావాలను పెంపొందించుకోవాలని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ అబ్దుల్‌అజీజ్ పిలుపునిచ్చారు. 29వ డివిజను టీడీపీ నేతల ఆధ్వర్యంలో వీవర్స్ కాలనీలో ముగ్గుల పోటీలను నిర్వహించారు. పోటీల్లో మొదటి విజేతగా నిలిచిన వారికి ఒక గ్రాము బంగారం, ద్వితీయ విజేతకు వెండి కుంకుమభరిణ, తృతీయ విజేతలుగా నిలిచిన ఇద్దరికి హాట్‌యాక్స్‌ల సెట్‌లను అందించారు. పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతులను అందచేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా అబ్దుల్‌అజీజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 29వ డివిజను వీవర్స్ కాలనీలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో దాదాపు 100 మంది మహిళలు పాల్గొన్నారని అందులో అనేకమంది ముస్లిం మహిళలు పాల్గొనడం తనకు చాలా సంతోషంగా ఉందని అబ్దుల్ అన్నారు. ఎదుటివారి దు:ఖాల్లో పాలుపంచుకునే రోజులు పోయాయని, కనీసం ఒకరి పండుగను మరొకరు ప్రశంసించుకోవాలన్నారు. ఐదారేళ్ళ వయసు ఉన్న చిన్న పిల్లలు దగ్గర నుండి 75ఏళ్ళ వయోవృద్ధుల వరకు ఈ పోటీల్లో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. గ్రామాల్లో అధికశాతం పండుగ వాతావరణం నెలకొందని, మంచి మనసుంటే ఎక్కడున్నా పండుగేనన్నారు. రాబోయే రోజుల్లో కులమతాలకతీతంగా పండుగలు జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి జన్ని. రమణయ్య, దొడ్డపనేని. రాజానాయుడు, కప్పిర. శ్రీని వాసులు నాయుడు, పెంచలనాయుడు, సాభిర్‌ఖాన్, కప్పిర. రేవతి, వనజారెడ్డి, మస్తాన్‌బి, కృష్ణ, ఖదీర్, దావూద్, శివ, సుధాకర్, మౌలాలి, శేషు, అస్లామ్, సుబ్రమణ్యం, షాజహాన్, మాజీద్, నస్రిన్ తదితరులు పాల్గొన్నారు.

## కావలిలో అడిషినల్ జిల్లా జడ్జి కోర్టును ఏర్పాటు చేయాలి



**కావలి, జనవరి 16 ప్రభాతవార్త** కావలి పట్టణంలో అడిషినల్ జిల్లా జడ్జి కోర్టును ఏర్పాటు చేయాలని టిడిపి రాష్ట్ర లీగల్ సెల్ ఉపాధ్యక్షులు, మాజీ ఎజిపి, సీనియర్ న్యాయవాది పోట్లూరి శ్రీనివాసులు కోరారు. సోమవారం కావలికి వచ్చిన హైకోర్టు జడ్జి మన్మథరావును పూల మాలతో, దుశ్శాలువతో పోట్లూరి ఘనంగా సత్కరించారు. కావలి పోలీస్ కమాండెంట్ అతిధి గృహంలో హైకోర్టు జడ్జికి న్యాయవాదులు, పలువురు అధికారులు స్వాగతం పలికి సత్కరించారు. హైకోర్టు న్యాయ మూర్తికి పోట్లూరి వినతి పత్రం అందజేసి మాట్లాడారు. కావలిలో అడిషినల్ జిల్లా జడ్జి కోర్టును ఏర్పాటు చేసేందుకు త్వరితగతిన చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కోర్టు ఏర్పాటు వల్ల న్యాయవాదులకు, ప్రజల కు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. తనవంతు కృషి చేస్తానని న్యాయమూర్తి మన్మథరావు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కావలి జూడిషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ అన్నపూర్ణేశ్వరి, స్పెషల్ జడ్జి పరుశురాం, కావలి ఆర్డీవో శీనానాయక్, తహశీల్దార్ మాధవరెడ్డి, డిఎస్పీ వెంకట రమణ, కావలి బార్ అసోసియేషన్ అధ్యక్షులు కాటా సురేంద్రరెడ్డి, న్యాయవాదులు మాల్యాద్రి, చక్రపాణి, రాజేంద్రప్రసాద్, వేణుగోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మన ఊరు పిలుస్తుందిరా ట్రస్టు సేవలు అభినందనీయం



**జలదంకి జనవరి16, ప్రభాతవార్తః** గ్రామ విద్యావంతులు, యవత ఒక మంచి ఆలోచనతో మన ఊరు పిలస్తుందిరా అన్న ట్రస్టు ఏర్పాటుచేసి పలు సేవాకార్యక్రమాలు చేపడుతు ఆదర్శంగా నిలుస్తున్న వైనం ఎంతో అభినందనీయమని కాకర్ల చారిటబుల్ ట్రస్టు పౌంబర్ ప్రముఖ ఎన్.ఆర్.ఐ కాకర్ల సురేష్ కొనియాడారు. ఆదివారం మండలపరిధిలోని లింగరాజు అగ్రహారంలో సంస్త ఆద్వర్యంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటి వారి సహకారంతో రక్తదాన శిభిరం నిర్వహిం చారు. దీనికి ముఖ్య అతిధిగా హాజరైన కాకర్ల తన ప్రసంగంతో అందరిని ఆకట్టుకున్నా రు. ముఖ్యంగా ట్రస్టులు ఏర్పాటు చేయడం సేవాకా ర్యక్రమాలు వంటివి ఎంతోపారదర్శకతతో వుం టాయని వాటిని స్వాగతించాల్సి న అవసరం వుందని అన్నారు. ఇప్పటికే గ్రామాభివృద్ధికి ట్రస్టు ఎంతగానో కృషిచేసిందని ఆయన కొనియాడారు. భవిషత్‌లో మరింత ముందుకు పోవాలని ఆకాంక్షించారు. అందుకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని ప్రకటించా రు. సేవాకా ర్యక్రమాలకు రాజకీయాలతో సంబందం లేదని కావున అందరు కలసికట్టుగా గ్రామా భివృద్ధికి తమవంతు సహకారం అందించాలని పిలుపునిచ్చా రు. కార్యక్రమంలో ట్రస్టు బాద్యులు శ్రీని వాసులు, ము రళి, ఎనమల శ్రీనివాసులు, గ్రామ మాజీ సర్పంచ్ కొర్రపాటి. రామారావు పాల్గొన్నారు.

## తోపుగుంటలో యువత ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు



**కలువాయి జనవరి 16 ప్రభాతవార్త:** మండలంలోని తోపుగుంట గ్రామంలో ఈనెల 12 వ తేది నుండి నిర్వహించిన క్రికెట్ పోటీలు తోపుగుంట యువత ఆద్వర్యంలో సోమవారం ముగిశాయి. ఈ పోటీలలో తోపుగుంట నూకనపల్లిఫైనల్‌లో తలపడ గా తోపుగుంట క్రికెట్ టీంకు 113 పరు గులు రాగా నూకనపల్లి 81 పరుగులు చే సింది. 14 టీంలతో మొదలైన ఈ పో టీలలో తోపుగుంట క్రికెట్ టీం విజేతగా నిలిచింది. డి. విసాయి 84పరుగులు చేసి మ్యానాఫ్‌ది మా ్యచ్‌గా నిలిచారు. మండలంలో ఇటీవల కాలంలో నిర్వహించిన ఈ క్రికెట్ పోటీలకు విశేష స్పందన లభించింది.

## లెజెండరీ మెగా రక్తదాన శిబిరం 18న

**నెల్లూరు జనవరి 16, ప్రభాతవార్త-వైద్యం:** తెలు గుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, స్వర్గీయ నందమూరి. తారకరామారావు వర్ధంతిని పురస్క రిం చుకుని ఈనెల 18న లెజెండరీ మెగా రక్తదాన శిబి రాన్ని నిర్వహిస్తున్నట్లు తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు, రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ అబ్దు ల్‌అజీజ్ సోమవారం ఒ ప్రకటనలో వెల్లడించారు. స్వర్గీయ ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా 18వ తారీఖున నగరంలోని జిల్లా తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తామన్నారు. నెల్లూరు నగర, రూరల్ నియోజకవర్గంలోని ప్రతి డివిజన్ నుండి కనీసం 30మంది రక్తదానం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అలాగే ప్రతి ఒక్కరు తమ స్నేహితులకు, బంధువులకు, ఆప్తులకు, శ్రేయోభిలాషులకు రక్తదానంపై అవగాహన కల్పించి వారితో కూడా రక్తదానం చేయించాలని కోరారు. రక్తదానం చేసి ఎన్నో విలువైన ప్రాణాలను కాపాడాలని కోరారు.

## రాయల్‌సూపర్ మార్కెట్‌లో గిఫ్ట్‌లు పంపిణీ



**బుచ్చి జనవరి 16 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెంలోని రాయల్‌సూపర్‌మార్కెట్‌లో సంక్రాంతి పర్వదినం పురస్కరించుకొని కష్టమర్లకు యాజమాన్యం గిఫ్ట్‌లు పంపీణి చేశారు. ఏటా ఈగిఫ్ట్‌లు పంపీణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు కనిగెల్పుల సురేష్‌బాబా,తన్నీరు సుధాకర్,గాదంశెట్టి సత్యం,సరాబు వెంకటనాగేశ్వరరావు, తెలిపారు.అయ్యప్ప గుడి వద్ద ఉన్న బ్రాంచ్‌లో,బాలాజి నగర్‌లో ఉన్న తమ సూపర్ మార్కెట్‌లలో ఈ గిఫ్ట్‌లు పంపీణి చేసినట్లు వారు తెలిపారు.

## పోలేరమ్మ, కలుగోళమ్మలను దర్శించుకున్న ఎమ్మెల్యే దంపతులు



**కావలి, జనవరి 16 ప్రభాతవార్త** సంక్రాంతిని పురస్కరించుకొని కావలి గ్రామదేవత శ్రీ కళుగోళ శాంభవి అమ్మవారు, పాతవూరులో వేంచేసి వున్న పోలేరమ్మ, లేదోడమ్మలను కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, ఆయన సతీమణి ఆదిలక్ష్మి దంపతులు దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ఆలయ పూజారులు, నిర్వాహకులు ఎమ్మెల్యే దంపతుల్ని ఘనంగా స్వాగతం పలికి సత్కరించారు. వారి వెంట వైసిపి నేతలు పాల్గొన్నారు.

## హిందూ సాంప్రదాయానికి ప్రతీక ముగ్గులు



**వింజమూరు,జనవరి16ప్రభాతవార్త:** హిందూ సాంప్రదాయానికి ముగ్గులు ప్రతీకగా నిలబడతాయని ఎఫ్‌సిఐ మాజీ డైరెక్టర్ అంకినపల్లి ఓబులురెడ్డి, వైసిపియువజన నాయకుడు శివశంకర్‌రెడ్డిలు పేర్కొన్నారు. సంక్రాంతి సందర్భంగా అంకినపల్లి స్వగ్రామమైన గుండెమడకల లోని రామాలయంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. పోటీల్లో విజేతలైన మహిళలకు అంకినపల్లి ఓబులురెడ్డి, శివశంకర్‌రెడ్డిలు తమ సొంత నిధులతో సమకూర్చిన బహుమతులను అందజేశారు. ప్రధమ బహుమతి కనియంపాటి సులోచన, ద్వితీయ బహుమతి సూరా సుజాత, తృతీయ బహుమతి గాలి వర్షిత, నల్లగొండ్ల లక్ష్మిసుధ, గాలి తేజస్వినిలు అందుకున్నారు. పోటీల్లో పాల్గొన్నవారందరికీ కన్సోలేషన్ బహుమతులను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ హిందువులకు అతి పెద్ద పండుగ అని, ఈ పండుగ అనేక ప్రత్యేకతలను చాటి చెబుతుందన్నారు .రంగురంగుల రంగవల్లులు ఇంటికి అందాన్నే కాకుండా మహిళలకు ఆరోగ్యాని న్ని కూడా అందజేస్తాయన్నారు . ఏ శుభకార్యక్రమమైన, పండుగైన , వేడుకైన రంగురంగుల రంగవల్లులు తీర్చిదిద్దడం హిందూ బంధువులకు సొంతమన్నారు. ప్రతిఏటా నిర్వహించే ముగ్గుల పోటీలకు సహకరిస్తున్న గ్రామపెద్దలకు , మహిళలకు తమ కుటుంబం ఎల్లవేళలా రుణపడి ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో చెరుకూరు పేరప నాయుడు, కుంకు కొండపనాయుడు, అంకినపల్లి ఓబులురెడ్డి, మాజీ సర్పంచ్ బుర్రాల శ్రీనివాస్‌యాదవ్ , కర్నా శ్రీనివాసులునాయుడు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు .

## బౌలర్ల మెరుపులు - బ్యాటర్ల రాణింపు



**వింజమూరు,జనవరి16ప్రభాతవార్త:**వింజమూరులోని ఎంఎస్ఆర్‌క్రీడా మైదానంలో సంక్రాంతి సందర్భంగా ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్స్‌లో బౌలర్ల మెరుపులు-బాటర్ల రాణింపుతో వైఎంసిఎ హోంటీమ్ విజేతగా నిలిచింది. ఆదివారం సాయంత్రం ఎంఎస్ఆర్ డిగ్రీ కళాశాలలో క్రికెట్ పోటీలు ఫైనల్‌కు చేరడంతో కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ కాకర్ల సురేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి సందర్భంగా వింజమూరులో వైఎంసిఎ క్రికెట్ క్రీడాకారులు అభ్యర్ధన మేరకు ప్రధమ, ద్వితీయ, తృతీయ బహుమతులను తమ ట్రస్ట్ ద్వారా అందిస్తున్నా మన్నారు . క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని, ఈప్రాంతంలో ని వారు అత్యధికంగా వృత్తి, ఉద్యోగ, వ్యాపార రీత్యా పలు ప్రాంతాల్లో ఉంటూ పండుగలకు ఈ ప్రాంతానికి వస్తారన్నారు. మన సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడేందుకు, ఆటలు, క్రీడలు ఇలా అనేక రకాల ఆటలను పండుగ వేళ జరుపుకోవడం సాంప్రదాయమన్నారు. క్రీడలను ప్రోత్సహించడం, వాటి అభివృద్ధికి సహకరించడం తనకు ఎంతో ఆనందాన్ని ఇస్తుందన్నారు. ఈపోటీల్లో ఫైనల్‌కు చేరిన వింజమూరు, గొట్టిగుండాల టీమ్‌లు మ్యాచ్ అత్యంత ఆసక్తిగా సాగిందన్నారు. చివరికి వింజమూరు టీమ్ విజేతగా కప్పును కైవసం చేసుకోవడం, ద్వితీయ బహుమతిగా గొట్టిగుండాల టీమ్ కైవసం చేసుకుంది. మొదటి బహుమతిగా 50,116రూపాయలను కెప్టెన్ రాజుకు అందజేశారు. ద్వితీయ బహుమతి 30,116రూపాయలను కెప్టెన్ పద్మారెడ్డిలకు అందజేశారు. మ్యాన్ ఆఫ్‌ది సిరీస్‌గా మంచి ప్రతిభ చూపిన మస్తాన్‌కు 5,116రూపాయలను అందజేశారు . ఈకార్యక్రమంలో ఎంఎఫ్‌సిఎ మెంబర్లు సూరం మహీధర్‌రెడ్డి, బండిరాజారెడ్డి, పిఇటి వెలుగోటి కృష్ణ, క్రీడాకారులు పాల్గొన్నారు.

## సోమశిల ఎస్ఐని సన్మానించిన నాయకులు

**అనంతసాగరం,జనవరి16ప్రభాతవార్త:** అనంతసాగరం మండలం సోమశిల పోలీస్‌స్టేషన్ నూతన ఎస్ఐ భోజ్యానాయక్‌ను వైకాపా నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ఎస్ఐని శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. అందరూ సహకరించాలని ఎస్ఐ వారిని కోరారు. ఈకార్యక్రమంలో వైకాపా నాయకులు గుండుబోయిన ఈశ్వరయ్య, గుండుబోయిన కృష్ణయ్య, గుండుబోయిన వెంకటరమణ, ఎద్దుల శ్రీనివాసులురెడ్డి,సోమశిల గ్రామ సచివాలయ కన్వీనర్ ముక్కు మస్తాన్‌గౌడ్, ఉపసర్పంచ్ ఎస్.కె.మహబూబ్‌బాషా, పెద్ద పుల్లయ్య, మాజీ ఎంపిటిసి సభ్యులు మునగపాటి సుబ్బరాజు, పిండికి శీను, ఎస్.వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు .

## రాజుపాళెంలో సంక్రాంతి రంగవల్లుల పోటీలు



**మర్రిపాడు,జనవరి16ప్రభాతవార్త:** మండలంలోని రాజుపాళెంలో సోమవారం ముద్దులూరి వెంకటరాజు స్మారక సంక్రాంతి క్రీడా సంబరాలను నిర్వహించారు. ఎన్.వి.సుబ్బరాజు ఆధ్వర్యంలో ఈ పోటీలను నిర్వహించారు. ఈపోటీల్లో మహిళలు ఉత్సాహంగా పాల్గొని మన సంస్కృతిని , సంక్రాంతి పండుగను ప్రతిభించేలా వివిధరకాల ముగ్గులు వేశారు. ముగ్గుల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతులను అందజేశారు.ముగ్గుల పోటీల్లో మొదటి ఐదు స్థానాలు సాధించిన వారికి మంగళవారం నగదు బహుమతులు అందజేయనున్నారు. ఈపోటీల్లో న్యాయ నిర్ణేతలుగా విశ్రాంత ఉపాధ్యాయురాలు అరుణ, చంఢుచులూరు ఉన్నతపాఠశాల ఉపాధ్యాయురాలు రేవతి పాల్గొన్నారు

## ఉత్సాహంగా షటిల్ పోటీలు



**కోవూరు, జనవరి 16 ప్రభాతవార్త :** కోవూరులోని మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని పెద్ది ప్రభావతి మెమోరియల్ మండల స్థాయి షటిల్ పోటీలు ఉత్సాహంగా సాగుతున్నాయి. మొత్తం మండలం నుంచి 35 జట్లు ఈ పోటీలో పాల్గొన్నాయని నిర్వాహకులు నవీన్‌రెడ్డి, అవినాష్‌రెడ్డిలు తెలిపారు. ఫ్లడ్‌లైట్ వెలుతురులో సాగిన ఈ పోటీలకు నిర్వాహకులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేపట్టారు. సోమవారం మొత్తం 5 జట్లు లీగ్‌లో ప్రవేశించాయి. కోవూరుకు చెందిన పవన్‌సాయి, అమన్ జట్టు.. పడుగుపాడుకు చెందిన నాని, శ్రీకాంత్ జట్టు.. కోవూరు శాంతినగర్‌కు చెందిన అవినాష్, మస్తాన్ జట్టు.. కోవూరుకు చెందిన జోసఫ్, నూతన్ జట్టు.. కోవూరుకు చెందిన హనూక్, అజయ్ జట్లు లీగ్‌లోకి ప్రవేశించాయి. ఈ పోటీలు మంగళవారం తెల్లవారుజాము వరకు కొనసాగుతాయని నిర్వాహకులు తెలిపారు. గెలుపొందిన జట్లకు దాతల సహకారంతో పారితోషకంతో పాటు ట్రస్టు ద్వారా షీల్డ్‌లు, వెండి కప్పులు బహూకరించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ పోటీలకు అంపైర్లుగా బి. దయాకర్, శ్రీనివాసులురెడ్డి, నిరంజన్‌లు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు నిర్వాహకులు పి. మారుతి నాగార్జున, పి. తన్మయ్, పి. సుమోజవహర్, వి. నిఖిల్, తదితరులు ఉన్నారు.

## ఉత్సాహంగా స్లో సైక్లింగ్ పోటీలు



**కోవూరు, జనవరి 16 ప్రభాతవార్త :** పండుగల పర్వదినం సందర్భంగా స్థానిక కోనేటి కయ్యలు ప్రాంతంలో పెద్ది ప్రభావతి మెమోరియల్ సహకారంతో లైట్ హార్ట్స్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన స్లో సైక్లింగ్ పోటీలకు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. మొత్తం ఈ పోటీలు 50 మంది యువకులు ఈ పోటీలో పాల్గొన్నారు. ఈ పోటీలను కోవూరు ఎస్సై సుబ్రహ్మణ్యం ప్రారంభించి అనంతరం ఆయన మాట్లాడుతూ పండుగవేళ ఇటువంటి కార్యక్రమాలకు చొరవ చూపిన నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం గెలుపొందిన విజేతలకు సీనియర్ వార్డు మెంబర్ అత్తిపల్లి అనూప్‌రెడ్డి నగదు బహుమతులను, ట్రోఫీలను పంపిణీ చేశారు. ఇటువంటి పోటీలను క్రమం తప్పక నిర్వహించాలని నిర్వాహకులను సూచించారు. గెలుపొందిన విజేతలకు నగదు బహుమతితో పాటు పెద్ది ప్రభావతి చారిటబుల్ ట్రస్టు ద్వారా ట్రోఫీలను దేవిరెడ్డి సురేష్‌రెడ్డి, అంకెం సోదరులు అనిల్‌కుమార్‌తో పాటు నిర్వాహకులు తన్మయ్, తేజ, చిన్ని, గౌతమ్, తదితరులు ఉన్నారు.

## డివైఎఫ్ఐ ముగ్గుల పోటీల్లో పాల్గొన్న వంద మంది మహిళలు



**కావలి, జనవరి 16 ప్రభాతవార్త** కావలి పట్టణ వెంగళరావునగర్ 22వ వార్డు నవవికాస్ సెంటర్‌లో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలలో వంద మంది మహిళలు పోటీలు పడుతూ ముగ్గులు వేశారు. ఈ పోటీలలో ప్రధమ బహుమతి దాసరి నృత్య, ద్వితీయ బహుమతి వెంకట లక్ష్మి ప్రమీల, తృతీయ బహుమతి పసుపులేటి వెంకట లక్ష్మిలుగెలుపొందారు. ఈ పోటీలకు న్యాయనిర్ణేతలుగా ఉపాధ్యాయులు కె.రాజరాజేశ్వరి, పద్మావతి, కవితలు వ్యవహరించారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి పెంచల నరసింహం, సిపియం కావలి పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచ లయ్య, నాయకులు పసుపులేటి తిరుపాలు, భోగిశెట్టి వెంకటేశ్వర్లు, భోగిశెట్టి కృష్ణయ్య, చెన్నయ్య, సిఐటి యు కావలి పట్టణ ప్రధాన కార్యదర్శి వై.కృష్ణమోహన్, డివైఎఫ్ఐ నాయకులు కోటేశ్వరరావు, పసుపులేటి శ్రీనివాసులు, వినయ్ తదితరులు పాల్గొని మాట్లాడారు. గత 15 సంవత్సరాలుగా 22వ వార్డు వెంగళరావు నగర్‌లో పిల్లలకు ఆటల పోటీలు, మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. దీనివల్ల మహి ళలలో చైతన్యం, ఐక్యత పెరుగుతుందన్నారు. రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న అఘాత్యాలపై డివైఎఫ్ఐ పోరాటం చేస్తుందని హెచ్చరికలు చేశారు. మహిళలు చైతన్యవంతులై సంఘటితంగా ఈ దాడుల్ని ఎదుర్కొ వాలన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు.

## ఘనంగా ముక్కాల ద్వారకానాధ్ జన్మదిన వేడుకలు



**నెల్లూరు,జనవరి16 ప్రభాతవార్త-విద్య** రాష్ట్ర ఆర్యవైశ్యమహాసభ అధ్యక్షులు, సింహపురి స్పోర్ట్స్ ఫౌండేషన్ పౌండర్, ఆంధ్రప్రదేశ్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షులు, నుడా చైర్మన్ ముక్కాల ద్వారకానాధ్ జన్మదిన వేడుకలను ఆయన అభిమానులు, పార్టీ నాయకులు,కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా అర్బన్ ఆర్యవైశ్యసంఘం నాయకులు ద్వారకానాద్ చిత్రపటానికి పాలాభిషేకాలు నిర్వహించారు. వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో అబిమానులు 108 కొబ్బరికాయలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్పోర్ట్స్ ఫౌండేషన్ ఆద్వర్యంలో శాలువాలు కప్పి, ఘజమాలలతో ఘంనగా సత్కరించారు. అనంతరం భారీ కేక్ ను కట్‌చేసి వారి ఆనందాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ముక్కాల మాట్లాడుతు తమపై అభిమానంతో జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన అందరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. అభిమానుల అభిమానం మ రువ లేనిదని కొనియాడారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆశయసాధనలోభాగంగా పార్టీ కోసం నిరంతం కష్టపడతానని, ప్రభుత్వ సహకారంతో క్రీడలు, క్రీడాకారుల అభివృద్ధికి తనవంతు కృషిచేస్తామన్నారు. నూతన క్రీడా అకాడమీల ఏర్పాటుకు ప్రతిపాధనలు పంపామన్నారు. ఆర్యవైశ్యులు అన్నీ రంగాల్లో రాణించేలా ప్రోత్సహిస్తున్నామన్నారు. తమ ఫౌండేషన్ ఆద్వర్యంలో పేదలకు అనేక సేవా కార్యక్రమాలు చేపట్టామని, రానున్న రోజుల్లో మరింతమందికి సేవలు అందించే దిశగా చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆర్యవైశ్యసంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కమ్మవారిపల్లిలో శ్రీధర్మపల్లెమ్మదేవి గ్రామోత్సవం



**అనంతసాగరం,జనవరి16ప్రభాతవార్త:** మండలంలోని కమ్మవారిపల్లిలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఏనాయకులు ఎద్దుల శ్రీనివాసులురెడ్డి, ఎద్దుల భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో వైభవంగా ధర్మపల్లమ్మగ్రామోత్స వం జరిగింది. శ్రీధరన్మపల్లెమ్మదేవతను పురవీధుల్లో ఊరేగించారు. ఈ గ్రామోత్సవానికి వైకాపా సీనియర్ నాయకులు ఊరుబిండి ప్రనభాకర్‌రెడ్డి హాజరయ్యారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## ముగ్గుల పోటీలు ఐక్యతకు చిహ్నం



**వింజమూరు,జనవరి16ప్రభాతవార్త:** ముగ్గుల పోటీలు ఐక్యతకు చిహ్నంగా నిలుస్తాయని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు పులిచర్ల నారాయణరెడ్డి పేర్కొన్నారు .అందరు కలిసి ఒకేచోట చేరి సాంప్రదాయాలను పాటిస్తూ ముగ్గులు వేయడం ఐక్యతకు నిదర్శనమన్నారు. సంక్రాంతి సందర్భంగా పులిచర్ల చారిటబుల్‌ట్రస్ట్ ఆధ్వర్యంలో శివాలయంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విశ్రాంత డిఎంఅండ్‌హెచ్ డాక్టర్ మాశిలామణి, సినీ దర్శకుడు పులిచర్ల రాజశేఖర్‌రెడ్డి , బిజెపి జిల్లా మహిళా అధ్యక్షరాలు హాజరయ్యారు. ఈ పోటీల్లో వెన్నపూస ప్రవల్లిక ప్రధమబహుమతిని, జిల్లెళ్ళ ద్వితీయ బహుమతి, పోసిన మీన తృతీయ బహుమతులను అందుకున్నారు. డేగా సాత్విక , గణపం ఆర్తిగన్య ప్రత్యేక బహుమతులను అందుకున్నారు. ఈసందర్భంగా అతిథులు మాట్లాడుతూ ముగ్గుల పోటీతో ఐకమత్యం, ఆనందం కలుగుతాయన్నారు. హిందూ సంప్రదాయాన్ని తెలియజేసే పెద్ద పండుగల్లో సంక్రాంతి ఒకటన్నారు. పండుగవేళ ఇలాంటి పోటీలు నిర్వహించడం శుభ పరిణామమన్నారు. ఈకార్యక్రమంలో బిజెపి నాయకులు రాజేశ్వరమ్మ, విజయశ్రీ, అరుణకుమారి, మీనమ్మ, బిజెపి మండల కన్వీనర్ మధు, బిజెవైఎం నాయకులు కొమ్మి శ్రీనివాసులు నాయుడు , గ్రామ పెద్దలు పాల్గొన్నారు .

## ఘనంగా సంక్రాంతి సంబరాలు



**చేజర్ల, జనవరి16ప్రభాతవార్త:** మండలంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. గ్రామాల్లో మూడురోజులుగా సందళ్ళు కొనసాగుతున్నాయి. శనివారం భోగిపండుగ సందర్భంగా కొన్ని గ్రామాల్లో ముగ్గుల పోటీలు, ఆటల పోటీలు నిర్వహించారు. మరికొన్ని గ్రామాల్లో ఆదివారం సంక్రాంతిని పురస్కరించుకొని రంగవల్లుల పోటీలు , డాన్స్ పోటీలు నిర్వహించారు. మరికొన్ని గ్రామాల్లో ఉత్సవాలు నిర్వహించారు . సోమవారం కనుమ పండుగ సందర్భంగా పశువులకు రంగులు పూసి పూజలు నిర్వహించారు. గ్రామాల్లో యువతకు మోటార్‌బైక్‌లో స్లో విన్నింగ్‌రేస్ , రంగవల్లుల పోటీలు ఇలాంటి రకరకాల ఆట పాటలతో గ్రామస్తులంతా కలిసి ఆనందంగా పండుగను జరుపుకున్నారు. విజేతలకు బహుమతులు అందజేశారు. భోగి పండుగ శనివారం, కనుమ పండుగ సోమవారం రావడంతో కొంతమంది మాంసప్రియులు పండుగను ఘనంగా జరుపుకోలేకపోయారు. ఏది ఏమైనా ఈ ఏడాది సంక్రాంతి పండుగను మునుపటి ఉత్సాహంతో

## ఘనంగా మకర సంక్రాంతి

**వలేటివారిపాలెం జనవరి 16, ప్రభాతవార్త** మకర సంక్రాంతి పండుగను మండల ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. శుక్రవారం భోగి పండగ,ఆదివారం సంక్రాంతి, సోమవారం కనుమ పండుగను సాంప్రదాయ పద్ధతులలో నిర్వహించారు. బోగి మంటలుతో ప్రారంభమైన ఈ పండగ ఆదివారం ఇష్టదైవాలతోపాటు పూర్వీకులను మననం చేసుకుంటూ పొంగళ్లు చెల్లించుకున్నారు. సోమవారం కనుమ పండగను పశువులను ఆరాధించారు.ప్రజలంతా ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ శుభాకాంక్షలు చెప్పుకు న్నారు. బతుకుదెరువు నిమిత్తం సుదర ప్రాంతాలలో స్వగ్రామాలకు రావడంతో గ్రామల్లో సందడి వాతావ రణం నెలకొంది. తెదేపా నెల్లూరు పార్లమెంటు ఉపాధ్యక్షుడు ఇంటూరి రాజేష్ స్వగ్రామం బడేవారిపాలెం వచ్చి బందుమిత్రలు మధ్య సంక్రాంతి పండగ జరుపుకున్నారు.ఈ సందర్భంగా పలువురు తెదేపా కార్యకర్తలు, అభిమానులు ఆయనను కలిసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.పాఠశాల ఆవరణలో ఆయన సాదాసీదాగా బందుమిత్రలుతో గడపడాన్ని పలువురు స్వాగతించారు. సంక్రాంతి సందర్భంగా ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డి, తెదేపా నేతలు ఇంటూరి నాగేశ్వరరావు, రాజేష్‌లు ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు ప్రకటించారు.బడేవారిపాలెం యూత్ ఆధ్వర్యంలో బడేవారిపాలెం, కాకుటూరు జట్లకి క్రికెట్‌పోటీలు నిర్వహించారు. బడేవారిపాలెం జట్టు విజేతగా నిలిచింది. వీరికి రూ.20,116లును, కాకుటూరు జట్టుకు రూ.15,116లు నగదు బహుమతులుగా అందచేశారు.కాకర్లపాలెంలో మహిళలకు ముగ్గులపోటీలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు పెయ్యల వెంకటరమేష్, డబ్బుగొట్టు హారిబాబు,చౌడబోయిన వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.నలదలపూరులో పలు సాంస్కృతికపోటీలు నిర్వహించారు.

## సంస్కృతి, సాంప్రదాయాలను మరువరాదు



**కోవూరు, జనవరి 16 ప్రభాతవార్త :** సంస్కృతి, సాంప్రయాదాలను మరిచిపోకుండా చిరంజీవి ఫ్రెండ్స్ .. మహిళల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసేలా ముగ్గులపోటీలు నిర్వహించడం అభినందనీయం అని జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ నిరంజన్‌బాబురెడ్డి అన్నారు. కోవూరులోని తూర్పు అరుంధతివాడలో మహిళలకు చిన్నారులకు వివిధ రకాల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ గ్రామంలో ఏర్పడిన చిన్న సమస్యలైనా తమ దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించే మాజీ ఎంపీటీసీ సభ్యులు సుబ్రహ్మణ్యం లేని లోటు తీరనిదన్నారు. ఎంతసేపటికీ ఈ ప్రాంత సమస్యలే తప్ప వేరే విషయం అడిగేవారు కాదన్నారు. అటువంటి మంచి వ్యక్తి ఈ పర్వదినం సందర్భంగా మన మధ్య లేకపోవడం బాధాకరమన్నారు. ఈ ప్రాంత వాసులంతా ఒకే తాటి మీ ద నిలబడి అభివృద్ధి చేసే ప్రసన్నకుమార్‌రెడ్డిని తిరిగి ఎన్నికల్లో గెలిపించేలా సహకరించాలన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, యువజన నాయకుడు ఎం. చిరంజీవి, మండల సచివాలయ కన్వీనర్ కె. ప్రసాద్, బీసీ సెల్ నాయకులు కె. మల్లికార్జున, అంజన్‌రావు, తదితరులు ప్రసంగించారు. ఈ సందర్భంగా గెలుపొందిన విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. అంగన్‌వాడీ టీచర్ సుశీల, జి. సునీత, తదితరులు ఉన్నారు.

## గుడి పున:నిర్మాణానికి భారీ విరాళం



**కందుకూరు,జనవరి16,ప్రభాతవార్త** సంక్రాంతి సందర్భంగా కందుకూరు పట్టణంలోని శ్రీ అంకమ్మతల్లి ఆలయ పున:నిర్మాణ పనులకు భక్తులు పెద్దఎత్తున విరాళం ప్రకటించారు.మకర,కనుమ పండుగ రోజు ఆలయం వద్దకు వచ్చి శాసనసభ్యుడు మానుగుంట మహీధర్‌రెడ్డి సమక్షంలో విరాళాన్ని అందించడం జరిగింది.పండుగ రెండు రోజుల్లో 2లక్షలకు పైగా విరాళాలు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులకు అందజేయడం జరిగింది.సోమవారం కీర్తిశేషులు కొండేపి హనుమంతురావు,వరలక్ష్మమ్మ జ్ఞాపకార్ధం వారి కుటుంబ సభ్యులు శ్రీనివాసరావు,మాలతీదేవి,రాజశేఖర్లు 1లక్షా116రూలను చెక్కురూపంలో ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి చేతుల మీదుగా కమిటీ సభ్యులకు అందజేశారు.అలాగే కలమర్లపూడి సుబ్బారా వు,సుబ్బ రత్తమ్మల జ్ఞాపకార్ధం చిన్నవెంకటేశ్వర్లు కుటుంబసభ్యులు 25,116లను,తటవర్తి స్వామిశెట్టి,శోభారాణి కుమారుడు ఆకాష్ మరో 50,116లను సంక్రాంతి పండుగ సందర్భంగా ఎమ్మెల్యే సమక్షంలో విరాళాన్ని అందించారు.

**కన్నులపండుగగా పారువేట..**కందుకూరు పట్టణంలో ఉన్న ఆదిపరాశక్తి శ్రీ అంకమ్మతల్లి ఆలయంలో కనుమ పండుగను పురస్కరించుకుని పారువేట కార్యక్రమం నిర్వహించారు.వేలాది మంది భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.ఉదయాన్నే శాసనసభ్యుడు మానుగుంట మహీధర్‌రెడ్డి కమిటీ సభ్యులతో చర్చించి ప్రత్యేక ఏర్పాట్లను స్వయంగా దగ్గరుండి పరిశీలించారు.భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు చేయించారు.